సూర్య దినపత్రిక కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి







# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శనివారం 27 జనవరి 2024 | 13పేజీలు


# ఊరు..వాడ..మువ్వన్నెల జెండా రెపరెపలు



## ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

భారత దేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఊరు..వాడ... ఘనంగా జరిగాయి.వాడ వాడలా మువన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా, మండల కేంద్రల్లో అధికారులు,ప్రజా ప్రతినిధిలు,నాయకులు, విద్యార్థులు, ప్రజలు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయత వుట్టి పడేలా వేడుకలు నిర్వహించారు.





## ఎమ్మెల్సీ కవిత

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

- కొడుకును కోల్పోయిన తల్లిని ఓదార్చాల్సిన బాధ్యతగా మీకు లేదా
- వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు
- విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

సూర్య జగిత్యాల

ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని పట్టాబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హితవు పలికారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటివర్తి జీవన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. యువకుడి బలవన్మ రణానికి కారణమై నేరారోపణతో జైలుకెళ్లిన బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత వాస్తవాలు తెలుసుకోకుండ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు భయబ్రాం తులకు గురిచేసేలా (మిగతా 2లో)



# చెక్కు చెదరని రాజ్యాంగం భారత్ సొంతం

- అత్యున్నత ప్రజాస్వామ్యానికి ప్రతీక భారత్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రపంచంలోని ఎన్నో దేశాలు రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చుకు న్నాయని, చెక్కు చెదరని భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ దేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యున్నత (మిగతా 2లో)



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో శుక్రవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు దేశభక్తితో ఉత్సాహంగా జరుపుకున్నారు. హుజురాబాద్ ప్రాంతంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో జెండా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను అలంకరింపజేశారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం చేశారు. పలు పాఠశాలల విద్యార్థులు పట్టణంలోని వీధుల గుండా జాతీయ నాయకుల వేషధాలులతో ప్రభాతభేరి నిర్వహించారు. పిల్లలకు ఆటల పోటీలు, సాంస్కృతిక, వ్యాసరచన నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అవి అందరిని అలరించాయి. హుజురాబాద్ కోర్టు సముదాయంలో న్యాయమూర్తులు కే. వెంకటేష్, పాలడుగు అలేఖ్య, గడ్డం స్వాతి, కేసి క్యాంపు లోని



రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రాజు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్ కుమార్, సర్కిల్ కార్యాలయంలో సిఐ బొల్లం రమేష్, రూరల్ కార్యాలయంలో సిఐ సంతోష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఠాకూర్ ఈశ్వర్ సింగ్, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని, నీటి పారుదల శాఖ కార్యాలయంలో డిఈ రాములు, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో రాములు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ భాగ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ గుండా సునీత, ఆర్ అండ్ బి కార్యాలయంలో డిఈ బాపిరెడ్డి, కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ చందన, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ చందు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమ్మయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, ఎంఆర్వో కార్యాలయంలో కేతిరి వెంకట నరసింహ రెడ్డి, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొండల్ రెడ్డి, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్, ఫైర్ స్టేషన్ లో ఫైర్ ఆఫీసర్ సమ్మయ్య, డిపో కార్యాలయంలో డిఎం శ్రీకాంత్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ కనక లక్ష్మి, ప్రధాన తపాలా కార్యాలయంలో ఏఎస్పీ మోహన్, పోస్ట్ మాస్టర్ మహేందర్, ట్రాన్స్ కో కార్యాలయంలో ఏఈ చారి, పార్టీల కార్యాలయాల వద్ద కొలిపాక శ్రీనివాస్, కొల్లూరు కిరణ్, గంగిశెట్టి రాజు, ప్రెస్ క్లబ్ వద్ద తిరుపతి, వాకర్స్ అసోసియేషన్ వద్ద అధ్యక్షులు గోవర్ధన్, విశ్వకర్మ కార్యాలయంలో రఘు, ఆర్ఎంపీ కార్యాలయంలో శ్రీనివాస్, బార్ అసోసియేషన్ వద్ద అధ్యక్షులు న్యాయవాది కంకణాల భగవాన్ రెడ్డి, సబ్ జైల్లో జైలర్ గణేష్, వివిధ కార్మిక సంఘాలు, వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో నాయకులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా సర్పంచులు, ఉద్యోగులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి కరీంనగర్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి చెంది, స్వతంత్ర దేశమైందన్నారు. కానీ ఆనాటికి భారతదేశానికిస్వతంత్ర రాజ్యాంగం లేక బ్రిటిష్ చట్టాలు , రాజ్యాంగం అమల్లో ఉందన్నారు. దీంతోదేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటయిందన్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడుగా బాబాసాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టి, భారత్కు ప్రత్యేక రాజ్యాంగం తీసుకువచ్చారని, అదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్నారు. అలాగే మరికొన్ని కాలం చెల్లిన బ్రిటిష్ చట్టాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఇటీవలస్వస్తి పలికి కొత్త చట్టాలనుతీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేశ్,బండారి రాజేంద్ర ప్రసాద్, విశ్రాంత ఉద్యోగులు,జానపట్ల స్వామి, రాగి సత్యనారాయణ బిజెపి జిల్లా కార్యాలయం కార్యదర్శి, రొంటాల కేశవరెడ్డి,వాసాల రమేష్, మాధవరెడ్డి, బండరమణారెడ్డి, కిష్టారెడ్డి, ఎన్నం ప్రకాశ్, కొమరయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చిన సమయంలో భారతదేశానికి స్వంత రాజ్యాంగం లేదన్నారు. , దేశం కోసం ప్రత్యేక రాజ్యాంగం తీసుకొచ్చారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న వచ్చినందున , ఈ రోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిరిపురం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మొగిలి, చిందం మహేష్, చిందం అంజి, నరాల ప్రవీణ్, బొంతల కళ్యాణ్ చంద్రతదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. కరీంనగర్ లోని పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్., కమీషనరేట్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి (పరిపాలన) సి.రాజు లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొన్న వారికి స్వీట్ లను పంపిణీ చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని కాపువాడ, బొమ్మకల్ చౌరస్తా, మంగలివాడలో, బిజెపి జాతీయ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947లో ఎన్నో త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్ర్య%శీ% పొందామని ఆ తదుపరి 75వ గణతంత్రాన్ని మనం జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశం అనేక శతాబ్దాల కాలం అభివృద్ధి చెందిన దేశంగా, ఇతర దేశాలకు మార్గదర్శిగా ఉండేదని విదేశీయుల పాలన వలన మనం దోపిడీకి గురై వెనుకబడి పోయామని తెలిపారు ప్రజలందరూ కూడా దేశభక్తితో సమాజ హితం కొరకు దేశ సమగ్ర అభివృద్ధి కొరకు పాటుపడి మళ్లీ అభివృద్ధి చెందిన పునర్నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇప్పుడున్న యువతకు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను తెలియజేసి దేశ హితం కొరకు పాటుపడే విధంగా వారిని మలచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్, మిర్యల్కర్ ఆనంద్, తాడూరి బ్రహ్మం, మునీర్ ఖాన్, నగునూరి లక్ష్మణ్, నడిగట్టు కుమార్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘంలో 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యనిర్వహక కమిటీ సభ్యులు కొత్త అనిల్ కుమార్ పతాకావిష్కరణ గావించారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్,అహ్మద్, అలకుంట శ్రీనివాస్, వెంకటస్వామి, దుడ్డెల ప్రశాంత్, దుగ్గు మహేందర్, చేతి చం ద్రశేకర్ లు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## సెయింట్ జార్జ్,పారడైజ్ స్కూళ్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నే షనల్ పాఠశాల (సిబిఎస్ఈ)లో, స్థానిక రేకుర్తి లోని పారడైజ్ పాఠశాలలో శుక్ర వారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా విద్యార్థులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారత మాత, మహాత్మా గాంధీ, డా.బి.ఆర్.అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ వంటి ప్రముఖ నాయకుల వేషధారణలో వచ్చి వాళ్ల ప్రాముఖ్యతను తెలిపారు.చైర్మన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులచే రూపొందించిన మన రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత ప్రాముఖ్యమైనదని, కుల, మత, వర్గ, విభేద తారతమ్యాలు లేని ఆశయమే భారతదేశం అని మరొకసారి గుర్తు చేస్తూ, 75వ గణంతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భార్గవ్, నిరంజన్, అకాడమిక్ ఉమకాంత్ , నినోస్ బ్లాక్ ఇంచార్జ్ సంగీత, సంధ్య,ప్రిన్సిపాల్ ఏ మధు,ఏఓ కే శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**సూర్య,కరీంనగర్ రూరల్**



నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా౹౹ ఇ.ప్రసాదరావు మువ్వన్నెల జెండాను ఎగుం´వేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులచే వేయబడిన పిరమిడ్ లు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా౹౹ఇ. ప్రసాదరావు సందర్భంగా విద్యార్థులకు, తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరె క్టర్స్ ప్రసూన, వినోద్ రావు, రాకేశ్, అనుకర్ రావు, వి.యు. యం.ప్రసాద్, హనుమంతరావు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లి లోని తెలంగాణ భవన్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు జాతీయ జెండాను ఎగరవేసినారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనీల్ గౌడ్, బీఆర్ఎస్ నగర మైనారిటీ అధ్యక్షులు షౌకత్, బీఆర్ఎస్ నాయకులు ఉదారపు మారుతీ, చీటీ రాజేందర్ రావు, రవి నాయక్, పెండ్యాల మహేశ్, గందే కల్పన, ఇఫ్టేకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఫిలిం భవన్ లో...గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గణతంత్ర దినోత్సవ వేడుకలు కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షులు పొన్నం రవిచంద్ర జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రజాస్వామానికి రాజ్యాంగమే స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫిలిం భవన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ గౌతమ్, కార్యవర్గ సభ్యులు సయ్యద్ ముజఫ,ర్ అన్నవరం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్ కవిత, పిల్లలు, విద్యార్థులు,తల్లులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల చట్టం పరిరక్షణ టాస్కా కర్తవ్యం.

## -సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



వయోవృద్ధుల చట్టం పకడ్బందీగా అమలు కోసం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సీనియర్ సిటీజేన్స్ చట్టం పరిరక్షణ అసోసియేషన్ కర్తవ్యం అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సంక్షేమ శాఖకు అనుబంధం గా రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు ఉన్న అసోసియేషన్ తమది రాష్ట్రంలో ఒక్కటే నన్నారు. జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీవో లు నర్సింహా మూర్తి,సోమ రాజేశ్వర్,ధూలం మధు లు వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో రాష్ట్రంలోని నెంబర్ వన్ గా నిలిచారన్నారు.తమ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రానికి కలెక్టర్ అనుమతి ఇవ్వగా ఆర్డీవో కార్యాలయ ఆవరణలో కౌన్సెలింగ్ కేంద్రం గా మరమ్మతులు చేయించుకున్న గదిలో తమ ప్రతినిధులు జిల్లాలోని ట్రిబ్యునల్ చైర్మన్ లకు సమర్పించిన కేసుల్లో కౌన్సెలింగ్ లు నిర్వహిస్తూ రాజీ కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆర్డీవో ల తీర్పు మేరకు నడుచుకోని పిల్లలకు 3 నెలల నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా కు గురవుతారని పేర్కొన్నారు. జిల్లాలో 40 వేల వరకు సభ్యత్వం ఉన్న అసోసియేషన్ తమదేనని .తమ అసోసియేషన్ సభ్యులే కౌన్సెలింగ్ అధికారులుగా,ప్రభుత్వ కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నట్లు చెప్పారు.తమ అసోసియేషన్ కలెక్టర్ సూచనల మేరకు ఓటర్ల శాతం పెంపునకు,80 ఏళ్ల ఓటర్స్ ఓటు వేయడానికి ఇంటింట అవగాహన కల్పిస్తూ దరఖాస్తు లు పెట్టుకోవడానికి చేసిన గుర్తింపు గా ఈ నెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా విశిష్ట సేవల పురస్కారం ను అందుకున్నామని హర్షం వ్యక్తం చేశారు.ఈ నెల 28 న హైదరాబాద్ లో తమ అసోసియేషన్ ,ప్రభుత్వ వయోవృద్ధుల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీనియర్ సిటీజేన్స్ సమ్మేళనం లో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సంక్షేమ మంత్రి సీతక్క,మంత్రులు జూపల్లి కృష్ణా రావు,పొన్నం ప్రభాకర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొంటున్న రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరుగునున్నఈ సదస్సులో జిల్లా నుంచి అధిక సంఖ్యలో సీనియర్ సిటీజేన్స్ హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్ రావు, సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు విట్టల్, రాజ్ గోపాల చారి, కరుణ, పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్,సింగం గంగాధర్ ఎండి.ఎక్బాల్, సయ్యద్ హుస్సేన్,జిల్లా డివిజన్ మండల గ్రామాల టాస్కా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం అమలుకు అందరూ కృషి చేయాలి..

### - ఇందిరా భవన్ లో జెండా ఎగురవేసిన డీసీసీ అధ్యక్షుడు..

**సూర్య జగిత్యాల టౌన్**



భారత రాజ్యాంగ అమలుకు అందరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, డి సి సి జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఇందిరా భవన్లో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి జాతీయ జెండా ఎగుర వేసి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశం ముందు వరుసలో ఉండటానికి కాంగ్రెస్ నాయకులు ప్రధానులు ఎంతో కృషి చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజే రెండు గ్యారంటీ అమలు చేశారన్నారు. ఫిబ్రవరి నుండి మరో రెండు గ్యారంటీ లు అమలు చేస్తాం అని తెలిపారు..అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం సీఎం కృషి చేస్తున్నరు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం దేశ సమగ్రత కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారు. ప్రపంచంలో భారత దేశం ప్రజా స్వామ్య దేశంగా విలసిల్లడానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు..రాజీవ్ గాంధీ దేశ నిర్మాణంలో యువకుల భాగస్వామ్యం కోసం ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ల కు తగ్గించారని వివరించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించకపోవడం రాజ్యాంగ విలువలు అగౌరవ పరచడమేనన్నారు. ఆలయాలు మత విశ్వాసాలకు చిహ్నం. పీఠాధిపతులు చేతుల మీదుగా దేవాలయం ప్రారంభించాలి కానీ రాజకీయ నాయకుల చేతుల మీదుగా ఆలయాలు ప్రారంభించడం దురదృష్టకరం అన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా గణ తంత్ర దినోత్సవం

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావవసంత సురేష్, జగిత్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,బి అర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కృషి

**సూర్య, మెట్ పల్లి**



పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియం అభివృద్ధి కి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా జువ్వాడి నర్సింగారావు విజేతలకు మెమోంటోస్ అందజేశారు. విజేత నోవా స్పోర్ట్స్ చెవులమద్ది విన్నర్ కాగా రన్నర్గా బ్యాడ్ బాయ్స్ మెట్ పల్లి వారికి మరియు పాల్గొన్న ఇరు జట్లకు ప్రజెంటేషన్ తో పాటు నగదు పారితోషికం అందజేశారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ స్వర్గీయ, మాజీ మంత్రివర్యులు మా నాన్నగారైన జువ్వడి రత్నాకర్ గారి పేరు పై క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరిగింది. ఇది ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని అన్నారు.అలాగే స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వంతో మాట్లాడి అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని, వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని చేతల ప్రభుత్వమని ఈ స్టేజియానికి నా వంతు పూర్తి సహకారం అందించి స్టేడియం రూపురేఖలు మారుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు, జువ్వడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మాజీ జెడ్పిటిసి జగపతి రెడ్డి, టోర్నీ ఆర్గనైజర్స్ పూదారి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి ప్రసాద్, సోమిడి శివ, దుర్గం శేఖర్, కౌన్సిలర్స్ యమ రాజయ్య, మర్రి సహదేవ్, మార్గం గంగాధర్, భరత్,వంశీ, ఉల్లెందుల రమేష్, వసంత్, ఆల్రౌండర్ గంగాధర్, బూరం మహేందర్, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఎండపల్లి**

రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజైన జనవరి 26న రిపబ్లిక్ డే గా అత్యంతఘనంగా ఎండపల్లి మండలంలోని ఎండపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండలం ఏర్పడి సంవత్సరం గడిచిందనీ ప్రజలకు అందుబాటులో ఉండి భూ సమస్యలు ఇతర సమస్యలు పరిష్కరించామనీ అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు ఉన్న పరిష్కరిస్తామన్నారు .ఇప్పుడు కొత్తగా ధరణి స్థానములో భూమాత కొత్త సాఫ్ట్వేర్ వస్తుందని. దానీతో మరిన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తాసిల్దార్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.డిప్యూటీ తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఆర్ ఐ కరుణాకర్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**సూర్య జగిత్యాల**

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని అన్ని గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. అన్నిగ్రామాలలో సర్పంచులు గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కంద్రం లో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వసంత,ఎంపిడిఓ కార్యాలయ ంలో ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్,పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ శ్యామ్ రాజ్ ,వివిధ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.వివిధ గ్రామాలలోని ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని కొండాపూర్ గ్రామం సరస్వతి విద్యాలయం లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ రాగం శంకరయ్య జెండాను ఎగురవేశారు అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ముదిరాజ్ సంఘం భవనం వద్ద వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఇందూలో మొదటి బహుమతి కోమల్ల మధు టీం కు 2000 రూపాయలు, రెండవ బహుమతి శతల్ల రోహిత్ టీం కు 1000 రూపాయలు ఇవ్వడం జరిగింది. బహుమతులు ఇవ్వడానికి సహకరించిన వారు ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి , మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య తో పాటు ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి , ఉపసర్పంచ్ ఓడ్నాల అంజయ్య కార్యదర్శి కనక లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డి 64 కేనాల్ ను పరిశీలించిన ప్రభుత్వ విప్

**సూర్య గొల్లపల్లి**

గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని కాకతీయ డి64 కెనాల్ ను శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ధర్మపురి తలాపున గోదావరి ఉన్న ఇక్కడి రైతాంగానికి సాగు నీరు అందని పరిస్థితి ఉండేదని,కెనాల్స్ ద్వారా ఇక్కడి ప్రాంత రైతాంగానికి నీరు అందించే సౌకర్యం ఉన్నప్పటికి కానీ గత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అట్టి కెనాల్ లో పిచ్చి మొక్కలు పెరిగి,చెత్త చెదారం చేరి నీరు అందకుండా ఉందన్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు గండిపడి రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరిగిందనీ,ఇట్టి విషయం పై ధర్మపురి నియోజకవర్గ రైతాంగానికి పంటలు ఎండిపోకుండా నందిమేడారం టెలాండ్ వరకు ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కలిసి వివరించడం జరిందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది,ధర్మపురి నియోజకవర్గంలోనీ చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి,మహేష్,విజయ్,దిలీప్,రమేష్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర వేడుకలు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి మండల పరిషత్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ ఎంపిడిఓ రాజు లు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుదర్శన్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య ,ఎంపీటీసీ పందిళ్ళ లక్ష్మయ్య , ఏ పీవో రమేష్ బాబు, ఏపిఎం సంపత్ కుమార్ ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

**వ్యవసాయ మార్కెట్ లో.....**

వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ



చేశారు . అలాగే హమాలీలకు దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పృథ్వీరాజ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, కమిటీ సభ్యులు అర్థిదారులు హమాలీలు పాల్గొన్నారు.

**ఆర్టీవో కార్యాలయంలో.....**

జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టిఓ ఆఫ్రిన్ సిద్ధికి జెండా ఎగురవేసి జండాకు వందనం చేసి గీతాలాపన చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఐ లు శ్రీనివాస్, సిరాజ్, మసూద్ అలీ ఏ ఎంవి ఐ మధు, ఏవో అరుణ, సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

**గ్రామాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు......**

మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



**జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో...**

పెద్దపెల్లి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో 75వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎందరో మహానుబావులు దేశానికి చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కటికనపల్లి రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుజుల కుమార్, కార్యదర్శి మల్లెత్తుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నర్ల అంజయ్య, , పోచాలు యాదవ్, షాకీర్ , దేవనందు సదయ్య ,ఉప్పు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరు, వాడల రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎమ్మార్సీలో ఎంపీపీ నూనేటి సంపత్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన చారి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జాహెద్ పాషా, సింగిల్ విండో కార్యాలయాల్లో చైర్మన్ లు చదువు రామచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, పోలీసు స్టేషన్ లో ఎస్సై జి శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగర్జున. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టరు శ్రీనివాస్, ఐకెపి కార్యాయలంలో ఏపిఎం కనకయ్య, పశువైద్య కేంద్రంలో పశు వైద్యులు డాక్టర్ సురేష్, కేడీసీసీ బ్యాంకు లో మేనేజర్ కరుణ శ్రీ, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అడెపు శ్రీదేవి రాజు, రైతు వేదికల్లో ఏ ఈ ఓ లు,ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు,మరియు యూనియన్ ల, ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన, వాడ వాడలా ఘనంగా వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, ఎంపీ ఓ గోవర్ధన్, డాక్టర్ మహేందర్, ఏపీవో మంజుల, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, డిప్యూటీ తాహాసిల్దార్ ధీరజ్, ఎంపీటీసీ మాదాసి సువర్ణ చందు, కో ఆప్షన్ సబ్యులు ఎండి ఇబ్రహీం, ఉప సర్పంచ్ సుదాటి కరుణాకర్ రావు, సీఈవో కొల్లేటి శ్రీనివాస్, నాయకులు, అధికారులు సుంకం మల్లారెడ్డి, కొల్లూరి రాజమల్లు, గడ్డం రామచంద్రం,ఈర్ల శ్రీనివాస్, గాజన వేన సదయ్య, ఏ ఎస్ ఐ నీలిమ, మేకల శ్రీనివాస్,ముస్కు శ్రీనివాస్, ముస్కు తిరుపతి, జంగా శ్రీనివాసరెడ్డి, కొత్తూరి మొండయ్య, సబ్బని రాజమల్లు, రంజిత్ రెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, సీసీలు, సింగిల్విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధి కారులు, ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు.. ప్రశంస పత్రాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు అధికారుల ఉత్తమ సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులు ప్రశంస పత్రాలు అందజేశారు. తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన తాహాసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, సీఈవో కొల్లేటి శ్రీనివాస్, కానిస్టేబుల్ అశోక్, అంగన్వాడి హెల్పర్ మమత లను గణ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు, సిబ్బంది వర్షం వ్యక్తం చేశారు.

## వాడ వాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

**- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**సూర్య - సుల్తానాబాద్**



భారత 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శు క్రవారం సుల్తానాబాద్ మండలంలోనీ వాడ వాడలా మువ్వన్నెల జెండా ఎగురవేసారు. మండల కేంద్రంలోని మున్సిఫ్ కోర్టులో జడ్జి జీఎస్ఎల్ ప్రియాంక, పోలీస్ స్టేషన్ లో సిఐ జగదీష్, ప్రభుత్వ కార్యాలయ సముదాయాల భవన్ లో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శశికళ, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి సయ్యద్ హమీద్ అలీ, సింగిల్ విండో కార్యాలయం లో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పాత జెండా వార్డులో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, నెహ్రూ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్టు సామల హరికృష్ణ లతో పాటు పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పలువురు దేశ నాయకుల వేషధారణ తో ముస్తాబైన విద్యార్థులు పలువురిని ఆకర్షించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య మంథని**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మంథనిలో సంఘ ముఖ్యకార్య నిర్వహణాధికారి మామిడాల అశోక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అనంతరం స్వాతంత్ర్యం కోసం అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, మాచిడి రాజు గౌడ్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, జెడ్పిటిసి తగరం సుమలత- శంకర్ లాల్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, ఏఎంసి చైర్మన్ ఎక్కటి అనంత రెడ్డి, టీపీసీసీ ఎలక్షన్ కమిటీ మెంబర్ కాచే శశిభూషన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపల్లి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, శ్రీపతి బాణయ్య, కాయితి సమ్మయ్య, చొప్పకట్ల హనుమంతు, ఏఎంసి డైరెక్టర్స్ వేల్పుల గట్టయ్య, లంబు ప్రభాకర్ రెడ్డి, జంజర్ల లింగయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, నాయకులు గోటికార్ కిషన్, ఆకుల శ్రీనివాస్, గుండా రాజు, పోలు శివ, మాచిడి సత్యనారాయణ, గోబ్బూరి వంశీ, డిగంబర్, పర్శవేని మోహన్, ఇర్ఫాన్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య పెద్దపల్లి

## సమ్మి రెడ్డి కి సిఅండ్ఎండి నేనావత్ బలరాం పరామర్శ

**-త్వరలోనే సమ్మి రెడ్డి ఆరోగ్యంగా వస్తారని కుటుంబ సభ్యులకు భరోసా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-1 డివిజన్ లోని జీడీకే-2 ఇంక్లైన్ లో సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డిని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం రాత్రి 8.00 గంటలకు పరామర్శించారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఆయనకు సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. మొదటగా ఐసీయూలో ఉన్న సమ్మిరెడ్డిని కలిసి త్వరలోనే కోలుకుంటావని మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం వైద్యం అందిస్తున్న డాక్టర్ల బృందంతో మాట్లాడారు. యశోద ఆసుపత్రి ఎండీ జి.ఎస్.రావుతో ఫోన్లో మాట్లాడిన మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఆ తర్వాత సమ్మి రెడ్డి కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, ఖర్చుకు వెనకాడకుండా మెరుగైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అన్ని విధాలుగా అండగా ఉంటామని.. త్వరలోనే సమ్మిరెడ్డి పూర్తిగా కోలుకుంటారని భరోసా ఇచ్చారు. సమ్మి రెడ్డి కి అందుతున్న వైద్య సేవలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని డివైసీఎంవో డాక్టర్ బాలకోటయ్యను ఆదేశించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచిన యాజమాన్యానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. యశోద ఆసుపత్రి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపి కృష్ణ, సింగరేణి డివైసీఎంవో డాక్టర్ బాలకోటయ్య సీఎండీ వెంట ఉన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి.

**సూర్య ఓదెల**



పెద్దపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి శుక్రవారం రోజు స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు వారికి స్వాగతం పలికారు. ఆలయ పూజారి వీరభద్రయ్య ప్రత్యేక పూజలు జరిపించ గా ఆలయ ఈవో సదయ్య, చైర్మన్ మల్లేశం యాదవ్ స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకా దేవి ,జడ్పిటిసి గంట రాములు, ఓదెల సర్పంచ్, ఉప సర్పంచ్ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు అవార్డులు ప్రధానం.

**సూర్య ఓదెల**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే ప్రతిభ పురస్కారాలను ఓదెల మండలంలోని తహసిల్దార్ యాకన్న, పోత్క పల్లి ఎస్సై ఎన్ శ్రీధర్ లు పెద్దపల్లి కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఓదెల మండలంలో తహసిల్దార్ యాకన్న ఎన్నికల విధుల్లో భాగంగా క్షేత్రస్థాయిలో నిర్వర్తించిన సేవలకు గాను, ఎస్సై శ్రీధర్ కు పొత్క పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల విధులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించడం తో అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వారిని అధికారులు, నాయకులు, మండల ప్రజలు అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రానికి బీరువా అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



గణతంత్ర దినోత్సవాన్నీ పురస్క రించుకొని రామగిరి మండలం లోని బేగంపేట అంగ న్వాడీ కేంద్రానికి గాదగోని నరేష్ స్నేహ దంపతుల కుమారుడు శ యాన్ ఆర్యన్ బీరువా అందజేశారు. ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు, వేముల కరుణ రాజన్న, అంగన్వాడీ టీచర్ కొండ్ర సుమిత, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ, ఉపసర్పంచ్ చంటి, టౌన్ అధ్యక్షులు శంకర్, ఎంపిటిసి కరుణ కుమారస్వామి పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారానే అందరికీ సమాన హక్కులు

## - AIAYS మండల అధ్యక్షులు పారునంది జలపతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

నేడు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన రాసిన రాజ్యాంగ స్ఫూర్తినీ స్మరించుకోవడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షులు పారునంది జలపతి మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెల నుండి విముక్తి పొంది దేశానికి స్వతంత్రం సిద్ధించిన తర్వాత మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులను కల్పించింది అంతే కాకుండా స్వతంత్ర పోరాటంలో ఎందరో త్యాగధనులు ప్రాణ త్యాగాల



ఫలితంగా స్వాతంత్రం సంపాదించుకొని రాజ్యాంగాన్ని రూపొందించుకొని స్వేచ్ఛ, స్వతంత్రాన్ని మనమందరం అనుభవిస్తున్నాం, అంతే కాకుండా రాజ్యాంగం చేత దేశంలో ప్రతి పౌరుడు కుల,మత,వర్గ ప్రాంతం,లింగ భేదం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగింది.దేశ ప్రజలకు హక్కులు కల్పిస్తూ ఎన్నో చట్టాలను రూపొందించినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఈ దేశం ఎల్లపుడూ రుణపడి ఉంటదని తెలియజేస్తూ ఈ రాజ్యాంగం ద్వారానే భారత దేశంలోని ప్రజలందరికీ కూడా స్వేచ్ఛ సమానత్వాలు లభించయని అన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి కోయాడ మురళి, మండల ఉపాధ్యక్షులు తుర్పటి అజయ్,నాయకులు వేల్పుల ఒదయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కిన్నెర అంజి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గంధం రాజు,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అల్వాల కుమార్, కళ్లెం బాలస్వామి ఇనుకొండ సంపత్,మండల నాయకులు కిన్నెర బాలస్వామి,అల్వాల సురేష్, ఉబీది అంజయ్య, అల్వాల చందు, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లలో జెండా ఆవిష్కరణ చేసిన పిసిసి రాష్ట్ర కార్యదర్శి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



23, 24వ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు పిసిసి రాష్ట్ర కార్యదర్శి మాజీ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. మొదటగా కరీంనగర్ జిల్లా రేవంత్ రెడ్డి యువసేన అధ్యక్షుడు దీకొండ శేఖర్ బాబు ఆధ్వర్యంలో 25వ డివిజన్ లో మైత్రి కన్వెన్షన్ వద్ద వైద్యుల అంజన్ కుమార్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం 26 డివిజన్ లోని మున్నూరు కాపు అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొనడం జరిగింది.29వ డివిజన్లోని యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాచర్ల ప్రసాద్, అబ్దుల్ రెహమాన్ ,రోళ్ల సతీష్ ,అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అద్వర్యంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య అధ్వర్యాన కాపువాడ తారకరామ నిలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ముఖ్యనాయకులు కళ్యాడపు ఆగయ్య, సాయిల్ల రాజమల్ల య్య,ఎర్రవెల్లి రవీందర్, సందబోయిన రాజేశం, ఎలి మెళ్ళ కిషన్, తాటికొండ శేఖర్, ఇట్ట మల్లేశం,రోడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రీవచార, రొడ్డ శ్రీనివాస్,ఎర్రవెల్లి వినీత్, ఎండి.యూసుఫ్,ఎం డి.మహబూబ్ ఖాన్,వెల్మల లక్ష్మణ్ రావు, ఎస్ కె. సమీర్, మేకల రాయమల్లు, బొడిగే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందు శుక్రవారము గణతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవము సందర్భంగా పట్టణ సిఐ లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో ఎస్సై చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో గణతంత్ర దినోత్సవము సందర్భముగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో, వైద్యశాల ఇన్చార్జి సాజిద్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఛైర్మెన్ రణవెని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖర్ రావ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారము మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలో 75వ ఘనతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జక్కని నరేందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతి కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో స్వరూప, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఉపేంద్ర చారి, నవోదయలో ప్రిన్సిపాల్ మంగతాయారు, వ్యవసాయ కార్యాలయంలో ఏ ఓ వంశీ కృష్ణ జెండా ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో, ఇతర కార్యాలయాల్లో, అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెప రెప లాడింది.

## చల్లూరు లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**

75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయుడు (కిష్టంపేట)అల్లం చంద్రయ్య 2022, 2023 10వ తరగతిలో 9.5 జీపిఏ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే 10 వ తరగతి విద్యార్థులకు వీణవంక ఎస్ఐ వంశీ కృష్ణ చేతుల మీదుగా (మల్లారెడ్డిపల్లి) పూర్వ విద్యార్థులు సురేందర్ రెడ్డి, రాజేష్, గోపి, బాలస్వామి అందచేశారు. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథి గ్రూప్స్ అధినేత కొమ్మిడి రాకేశ్ రెడ్డి (నర్సింగాపుర్) అందించిన ఆర్థిక సాయంతో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోదిల జ్యోతి రమేష్, ఎంపీటీసీ సవిత మల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్, కుమార్ తో పాటు ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## డా.బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్‌లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డా.బి.ఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడము జరిగినది. ఈ వేడుకలో భాగంగా కరీంనగర్ జోన్ ఇంఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి. రఘునాథరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధిలో రవాణా రంగం పాత్ర ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వము ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకములో పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యం అమలులో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సేవలందిస్తున్న సిబ్బందికి పేరుపేరున అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమములో ఎన్. సుచరిత, రీజనల్ మేనేజర్, కరీంనగర్ రీజియన్, భాగ్గావు, పెక్యూరిటీ అధికారి, కరీంనగర్ జోన్, ఎస్. భూపతి రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ), కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్), స్వప్న కుమారి, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎ. వెంకటేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, ఎం. చంద్రయ్య, పర్సనల్ ఆఫీసర్, పి.హెచ్. వెంకటేశ్వర్లు, అకౌంట్స్ ఆఫీసర్, కె. యుగంధర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి, సదాశివ్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ( కార్గో ), పి. రజినీ కృష్ణ, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, బస్ స్టేషన్, కరీంనగర్, జోనల్, రీజనల్ కార్యాలయాల సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాంగం విశిష్టత వల్లే దేశంలో స్వేచ్ఛ స్వాతంత్రాలు

**సూర్య, చొప్పదండి**

75వ గణతంత్ర దినోత్సవం చొప్పదండి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జెండా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం విశిష్టతను తెలుపుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా స్వేచ్ఛగా వారి యొక్క హక్కులను పొందడం జరిగిందన్నారు. అలాగే భారత రాజ్యాంగ అమలుకు వచ్చిన తర్వాత వారు చేసినటువంటి రిజర్వేషన్ వలన ఈరోజు నేను చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలుపొందడం జరిగిందని రాజ్యాంగం విశిష్టతను కొనియాడారు.కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, స్థానిక ఎంపీపీ చిలుక రవీందర్, స్థానిక జెడ్పిటిసి మాచర్ల సౌజన్య ,సింగల్ విండో చైర్మన్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, మండల స్థాయి ప్రజా ప్రతినిధుల,మండల అధికారులు ఎంపీడీవో, ఎమ్మార్వో, సీఐ, ఎస్ఐ, ఎంపిటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ యువజన సంఘం రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్లో రెపరెపలాడిన జాతీయ పతాకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశ రాజ్యాంగం ఇతర దేశాలకు మార్గదర్శకమని, ఎంతో ప్రశంసనీయమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపలి, భగత్నగర్, మంకమ్మతోట, రేకుర్తి, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్, వివిధ శాఖల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో దేశ ఔన్నత్యాన్ని భారతరాజ్యంగ మార్గదర్శకాలను పాటిస్తూ నిర్వహించబడినటువంటి అల్ఫోర్స్ గణతంత్ర దినోత్సవ్ 2024 వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుట్టిరాజారాం కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం సుభాష్నగర్ పరిధిలోని బుట్టిరాజారామ్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహానుభావుల త్యాగఫలంతో ఆగస్టు 15 1947న దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. ఆ సమయంలోభారతదేశానికి స్వంత రాజ్యాంగం లేదని, భారత్ కోసం ప్రత్యేక రాజ్యాంగం తీసుకొచ్చారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న వచ్చినందున , ఆ రోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఇట్టి కార్య క్రమంలోజక్కుల నిఖిల్, పవన్, గడ్డంసందీప్,శీలం కమల్ ,కార్తీక్, చందు, మనీష్, అర్జున్, శశి, నిహాల్,ముఖేష్, శివ, అభి, సంతు,శ్రీను తదిత రులు పాల్గొన్నారు.



# అర్బన్ బ్యాంక్ జాతీయ పతాకావిష్కరణలో రసాభాస

**- అధ్యక్షున్ని అనర్హుడంటూ పతాకావిష్కరణ చేయనివ్వని పాలకవర్గం - తోపులాటల మధ్య తలకిందులుగా జాతీయపతాక ఆవిష్కరణ**

**- మరోసారి బయటపడ్డ పాలకవర్గం మధ్య విభేదాలు**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ గణతంత్ర దినోత్సవ వేడుకలు రసాభాసగా మారాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు అధ్యక్షుడు, పాలకవర్గం మధ్య తోపులాట చోటుచేసుకుంది. చివరకు అధ్యక్షున్ని జాతీయ పతాక ఆవిష్కరణ చేయనివ్వకుండా ఉపాధ్యక్షుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయితే వాగ్వివాదాలు తోపులాటల మధ్య జరిగిన జాతీయ పతాకావిష్కరణ లో అపశృతి చోటుచేసుకుంది. జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఆవిష్కరించారు. తిరిగి సర్దుకొని జాతీయ పతాకాన్ని సరైన దిశలో ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. కాగా అర్బన్ బ్యాంక్ అధ్యక్షునికి పాలకవర్గానికి ఉన్న విభేదాలు మరోసారి జాతీయ పతాకం సాక్షిగా బయటపడ్డాయి. సిరిసిల్ల అర్బన్ బ్యాంకు చైర్మన్ గాజుల నారాయణ వ్యవహార శైలిపై బ్యాంకు డైరెక్టర్లు గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ మేరకు ఇప్పటికే రెండుసార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పటికీ,అప్పటి అధికార పార్టీ అండదండలతో, నాటి మంత్రి, నేటి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు చొరవతో గాజుల నారాయణ అవిశ్వాస గండం నుంచి బయటపడ్డాడు. కానీ ముగ్గురు సంతానం కలిగి ఉన్నారన్న అభియోగంతో గాజుల నారాయణ పై ఏడాది క్రితం ఫిర్యాదు రాగా ఇటీవల విచారణ పూర్తయింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విచారణను అడ్డుకున్న గాజుల నారాయణ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేసరికి తప్పించుకోలేకపోయారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఉన్న గాజుల నారాయణ ముగ్గురు సంతానం కలిగి ఉన్నట్టు నిర్ధారిస్తూ జిల్లా సహకార శాఖ అధికారులు ఆయనను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ, ఉపాధ్యక్షులు గా ఉన్న గడ్డం విఠల్ కు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా సహకార శాఖ అధికారుల నిర్ణయం పై గాజుల నారాయణ కోర్టుకు వెళ్లి స్టే కూడా తెచ్చుకున్నారు. అయితే మొదటి నుంచి గాజుల నారాయణ ఒంటెద్దు పోకడలను వ్యతిరేకిస్తూ వస్తున్న డైరెక్టర్లు శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అవకాశం ఇవ్వలేదు. బ్యాంకు ఉపాధ్యక్షులు, ప్రస్తుత ఇన్చార్జి అయిన గడ్డం విఠల్ ను జాతీయ పతాకం ఆవిష్కరించాలని కోరారు. పతాకావిష్కరణ కోసం గాజుల నారాయణ ఎంత ప్రయత్నించిన పాలకవర్గ సభ్యులు అడ్డుకోవడం గమనార్హం. కాగా ఈ సంఘటన సిరిసిల్ల పట్టణంలో తీవ్ర చర్చకు దారితీయగా, అర్బన్ బ్యాంకు పాలకవర్గంలో ఉన్న విభేదాలను మరోసారి ఎత్తి చూపినట్లు అయింది.

## సమాజానికి కవులు,రచయితలే దిక్సూచి

**- ఆది శ్రీనివాస్**



**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రచయితల వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సినారె గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నాటి తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటివరకు సమాజాన్ని సరైన మార్గంలో నడిపించేది కవులు,రచయితలేనని అన్నారు. పదేండ్ల నిర్బంధం నుండి తెలంగాణకు స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించాయని ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.తెలంగాణ రచయితల వేదిక జాతీయ అధ్యక్షులు జగన్నాథం మాట్లాడుతూ 1950 సంవత్సరంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవంగా ఏర్పడిందని ప్రజలకు సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర ప్రజాస్వామ్య రాజ్యాంగ ఏర్పడిన రోజని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కవులు ఎప్పుడు రాజకీయాల కతీతంగా రాజకీయాలని ప్రశ్నిస్తూ కవితలు రాస్తుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి,అధ్యక్షులు వెంగళ నాగరాజు,ప్రధాన కార్యదర్శి వీరగోని చైతన్య గౌడ్,పాకాల శంకర్ గౌడ్, ఆడెపు లక్ష్మణ్, నాగిళ్ల రమేష్,బుర్కా గోపాల్,అలేఖ్య,ఈడెపు సౌమ్య,శోభారాణి,కాముని వనిత,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

**సూర్య బోయినపల్లి**

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బోయినపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆనంద్ విద్యనికేతన్ పాటశాల విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీకాంత్, రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దారు పుష్పలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ నల్ల రాజేందర్ రెడ్డి, మండల విద్య వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు,కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో వన్నెల రమణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య, బిజెపి ఆధ్వర్యంలో మండల అద్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,సెస్ కార్యాలయంలో సెస్ ఏఈ ప్రశాంత్ జాతీయ జెండాను ఎగురవేయగా, ఆటో యూనియన్ అద్వర్యం అంజయ్య,శాతవాహన యువజన సంఘం అద్వర్యం లో అనిల్ కుమార్, పాల కేంద్రం వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జెడ్పీటీసీ కత్తెర పాక ఉమ కొండయ్య వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య,సెస్ డైరెక్టర్ సుధాకర్,ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసిలు నాయకులు వివిధ సంఘాల నాయకులు ఉన్నారు.



## నారాయణ పాఠశాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.సిరిసిల్ల పట్టణం లోని నారాయణ పాఠశాలలో ఏజిఎమ్ చైతన్య రావు,ఆర్ ఐ.సత్యం రావు నేతృత్వంలో ప్రిన్సిపాల్ జీమోల్ మేడం జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులు పరేడ్ నిర్వహించి,సంస్కృత కార్యక్రమాలలో పాల్గొని దేశభక్తిని చాటారు.ఈ కార్య క్రమంలో అకాడమిక్ డీన్ మహేష్,ఏఓ రాజేశం,వైస్ ప్రిన్సిపాల్స్ సుమన, రజిత ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయినపల్లి ఎస్ఐకి ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం



**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి ఎస్సై శ్రీకాంత్ ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం శుక్రవారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై కి కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రశంసా పత్రాన్ని అందించారు. జెడ్పి చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ గౌతమి ఉన్నారు. ఎస్ఐ శ్రీకాంత్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామస్థాయి వాలీబాల్ క్రీడాకారులకు బహుమతులు అందజేత..

**సూర్య బోయినపల్లి**

26 జనవరి సందర్భంగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా ప్రథమ బహుమతి అభి అండ్ టీమ్, ద్వితీయ బహుమతి వెంకటేష్ అండ్ టీమ్ అందుకున్నారు. స్పాన్సర్ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ చేశారు.క్రీ , శే ,కట్ట రాజమల్లయ్య స్మారకార్థం అతని కుమారుడు కట్ట ప్రవీణ్ విద్యార్థులకు బుక్స్ ,పెన్స్,పలకల పంపిణీ చేశారు. సర్పంచ్ చిందం రమేష్ ,ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, వార్డు సభ్యులు గుడి రవీందర్ రెడ్డి, దయ్యాల మహేష్, మన్నే ప్రశాంత్, బుర్ర రమ రాజు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనయపల్లి వార్డుకు చెందిన గడ్డమీది లక్ష్మయ్య (50) అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుంచి కింద పడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు హుటాహుటిన వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘ సభ్యులు స్థానిక వార్డు కౌన్సిలర్ గడ్డమీది లావణ్య శ్రీనివాస్ కోరారు.




## యువత సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి

**-గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

దేశ జనాభాలో అధికంగా ఉన్న యువత సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి ఉజ్వలమవుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం, మున్నూరు కాపు సత్రంలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చేసే ప్రతిజ్ఞ నేర్చుకున్న విలువలు బడి వరకే పరిమితమవుతున్నాయని వాటిని పాటించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమాజం మారాలంటే మార్పు మన నుంచి మొదలవ్వాలన్నారు. అప్పుడే రాజ్యాంగ స్ఫూర్తికి అర్థం, పరమార్థం ఉంటుందన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**సూర్య వేములవాడ**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజన్న ఆలయం, మున్సిపల్, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జాతీయ నాయకుల వేషధారణ ఆకట్టుకుంది.కార్యక్రమాల్లో మున్సిపల్ అధ్యక్షురాలు మాధవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిధి గా పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ , విశిష్ట అతిథులు గా రాజన్న సిరిసిల్ల బీజేపీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , పాఠశాల డైరెక్టర్స్ ఇప్పపుల వినోద్, కుమ్మరి శంకర్ హాజరు అయినారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని దీనికి ముఖ్యకారణ%శీ% ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. కరస్పాండెంట్ విద్యార్థులకు,తల్లి తండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు స్వర్ణోత్సవ గణతంత్ర దినోత్సవ శుభాకాక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థులు పలురకాల వేషధారణలో వీక్షకులను అనందింపచేశరు. పలు సాంస్కృతిక కార్ర్యమాలతో 75వ గణతంత్ర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ట్రాఫిక్ ఎస్ఐ వినూత్న కార్యక్రమం



**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మోటారు వాహనాల నిబంధనలను వాహనదారులకు తెలియజేయ డానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్, తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, హెల్మెట్ ధరించిన వారికి పండ్లు, ధరించని వారికి పూలను ఇచ్చి వారికి హెల్మెట్ గురించి అవగాహనను కల్పించారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు రహదారి నియమాలను పాటించాలని సూచించారు. మోటార్ వాహన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# అంబరాన్ని తాకిన సాంస్కృతిక సంబురాలు

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా - సిరిసిల్ల కొత్త చెరువు బండ్ అండ్ పార్క్ లో ఆకట్టుకున్న వేడుకలు - ఉల్లాసంగా.. ఉత్సాహంగా కార్యక్రమాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని కొత్త చెరువు బండ్ అండ్ పార్క్ లో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శు క్రవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సంబురాలు అంబరాన్ని తాకాయి. ఈ వేడుకలకు జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకంటి అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, పాటలు అతిథులు, ప్రజలను ఆకట్టుకున్నాయి.





**-ఆట.. పాటల హోరు..**

సరస్వతి శిశు మందిర్, టీఎస్ఎంఎస్ మైనార్టీ స్కూల్, జెడ్పీ హెచ్ ఎస్ వీర్న పల్లి, కేజీబీవీ వేములవాడ, రెయిన్ బో హై స్కూల్ సిరిసిల్ల, టీ ఎస్ డబ్ల్యు ఆర్ఎస్ బద్దెనపల్లి, జడ్పీహెచ్ఎస్ శివనగర్ సిరిసిల్ల, కేంద్రీయ విద్యాలయం సిరిసిల్ల, నర్సింగ్ కళాశాల, సెలెస్టియల్ హైస్కూల్ విద్యాలయాల విద్యార్థులు దేశ భక్తి గీతాలు, జానపద గేయాలు, పర్యావరణం పై అవగాహన కల్పించే, తెలంగాణ బోనాలు, దైవ భక్తి పాటలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

**-సకినాలు .. బబ్బెర గుడాలు..**

ఉత్సవాల్లో భాగంగా 'మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్' ఏర్పాటు చేశారు. సకినాలు, గారెలు, పోలెలు,



రాగి లడ్డూలు, జావ, బబ్బెర గుడాలు, అరిసెలు, మిల్లెట్ వంటకాలు సిద్ధంగా ఉంచారు. ఆయా వంటకాల గురించి, పోషక విలువలను తెలుసుకుని, రుచులను అతిథులు, అధికారులు, పిల్లలు ఆస్వాదించారు. ఉత్తమ ప్రతిభ చూపిన ఐసీడీఎస్ ఉద్యోగులకు బహుమతులను కలెక్టర్ అందజేసి, అభినందించారు. సంక్షేమ శాఖ , విద్యా శాఖ , వైద్య శాఖ అధ్వర్యంలో ఒక స్టాల్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. 75వ రిపబ్లిక్ దినోత్సవ వేడుకల సందర్భంగా సిరిసిల్లలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు రిపబ్లిక్ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సమాన న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమ ఫలాలు అందేలా పరిపాలన కొనసాగిస్తుం దన్నారు. తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యాలైన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లక్ష్యంగా



ముందుకు సాగుతున్నామన్న ఆది శ్రీనివాస్, ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 10 కోట్ల 50 లక్షల కు పైగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని చేశారని ఆయన వెల్లడించారు. మిగిలిన హామీలను కూడా త్వరలోనే అమలు చేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. విద్య, వైద్య రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, వ్యవసాయం, సాగునీటి రంగాలలో పురోగతిని సాధిస్తూ, రోడ్లు డ్రైనేజీలు లాంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం జన రంజకంగా కొనసాగుతుందని ఆయన అన్నారు. రాజ్యాగస్ఫూర్తిని గౌరవిస్తూ దేశ ఔన్నత్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు, యేళ్లే లక్ష్మీనారాయణ, గోలి వెంకటరమణ, సామల దేవదాస్, అడ్డగట్ల శంకర్, మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, గోనె ఎల్లప్ప, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామల పావని, తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులకు ఉత్తమ సేవా పథకాలు

- ఉత్తమ సేవా పతకాలు అందుకుంటున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,కానిస్టేబుల్ జగన్

**సూర్యకోనరావుపేట**



గణతంత్ర దినోత్సవం సందర్భ ంగా కోనరావుపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ జగన్ లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాలు అందుకున్నారు. విధుల్లో అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఉద్యోగి తమ విధుల పట్ల అంకితభావం తో పనిచేయాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవా పతకాలు పొందిన పోలీసులను అభినందించారు.

# ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం ఎస్సైకి అందజేసిన కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య శంకరపట్నం**



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మణ్ రెడ్డికి, అందజేసిన కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పాకాల లక్ష్మారెడ్డి,కు స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాదపూర్వకంగా సేవలందించిన నైపద్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా శుక్రవారం నాడు కరీంనగర్ లో ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నా సేవలను గుర్తించి ప్రశంస పత్రం కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు, మండల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై లక్ష్మణ్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న నయాబ్ తాసిల్దార్ వరలక్ష్మి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలో నాయబ్ తహాశీల్దార్గా విధులు నిర్వహిస్తున్న బి.వరలక్ష్మి 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట తాసిల్దార్ రాణి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, గిరిధర్ రవి, జూనియర్ అసిస్టెంట్లు విక్రం రెడ్డి, శ్రీనివాస్, కవిత, అనూష, ధరణి ఆపరేటర్ దేవేందర్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది.తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. సమ్మక్క భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడం తో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు పాల్గొన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల వాహనాల పార్కింగ్ తో గుడి చెరువు మైదానం నిండి పోయింది.

# ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు

- నియోజకవర్గ సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా తమ కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్లడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం తో పాటు గోదావరిఖని ప్రధాన చౌరస్తా, లక్ష్మీ నగర్ లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ నియోజకవర్గ ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహనీయుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రభుత్వాన్ని ఇప్పుడిప్పుడే పున నిర్మించుకోవడం జరుగుతుందని, గత బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలకు, ఇప్పుడు



ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు నేరుగా చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రామగుండం నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా ప్రజల నుండే దరఖాస్తులను స్వీకరించి ఆ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు ఇతర పథకాలను ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా అడ్డగుంటపల్లిలోని ఆల్ ఇల్మ్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, పార్టీ దాని అనుబంధం సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వృత్తి పట్ల నిబద్ధతతో ధైర్యంగా విధులు నిర్వహించండి

### -ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా చూడాల్సిన బాధ్యత మనదే -రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

**సూర్య-గోదావరిఖని:**

పోలీసులు వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉండి, ధైర్యంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అప్పుడే ప్రజల ఆధారాభి మానాలను పొందడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ డిసిపి స్థాయి అధికారుల నుండి హోంగార్డు స్థాయి అధికారి వరకు గత సంవత్సర కాలంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో కష్టపడి పనిచేసి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు సంపాదించుకున్న తర్వాత ఆ పేరును అదేవిధంగా కొనసాగేలా క్రమశిక్షణతో



విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఇప్పుడు ఎలాగైతే నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తున్నారో, భవిష్యత్తులో కూడా ఇంతకంటే మరింత మెరుగ్గా పనిచేసి రామగుండం కమీషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సంఘ విద్రోహశక్తులను, నేరస్తులను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించాలని, అలాంటి వారిని నియంత్రించినప్పుడే సమాజంలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణం లో జీవిస్తారని, పోలీసులు ఉన్నది అందుకే అనే వాస్తవ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నీతి, నిజాయితీతో పారదర్శకంగా ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా భావించి, ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించినప్పుడే ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం మరింతగా పెరుగుతుందని సిపి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ ఉల్ హాక్, గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ చిలుకూరి వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు, సిసియస్ ఇన్స్పెక్టర్ లు, ఏఓ నాగమణి, సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ, ఆర్ఎస్ఐ లు, సీపీఓ, సిఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త భారతరత్న బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయాలకు అనుగుణంగా మన దేశం ప్రగతి పథంలో దూసుకెళ్తు భారత్ నేడు విశ్వగురువుగా అవతరించడం భారతీయులుగా మనందరికీ గర్వకారణమని అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో మూడోస్థానంలో ఉండబోతోందని ఆయన విశ్వాసం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు,పట్టణ పదాదికారులు,శక్తి కేంద్ర ఇంచార్జ్ లు,బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చాల నాయకులు బీజేపీ,బీజేవైఎం,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్బంగా క్రికెట్ పోటీలు

**సూర్య వీర్నపల్లి**



గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏంపిడిఓ ఆఫీస్ వారి సమక్షంలో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్ లలో పొలిటికల్ టీం,ప్రెస్ టీం,విద్యాశాఖ టీమ్, పంచాయతీ రాజ్ టీంలు పోటీల్లో పాల్గొనగ విద్యాశాఖ టీం ప్రథమ స్థానము సాధించింది. ఈ పోటీలను ఎంపీడీఓ నరేష్ కుమార్ ప్రారంభించారు. విన్నర్ టీం విద్యాశాఖ వీర్నపల్లి ని అభినందించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వీర్నపల్లి మండలం లోని ఉపాధ్యాయులకి స్నేహపూర్వక మ్యాచ్ లని నిర్వహించి బహుమతులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అందజేశారు. పోటిల్లో మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివ దీక్షలు ప్రారంభం

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివ దీక్షలు ప్రారంభం అయ్యాయి. 300 మందికి పైగా రాజన్న భక్తులు దీక్ష తీసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గురుస్వాములు భక్తులకు మాలధారణ చేయించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి/బీమారం**

మేడిపల్లి,బీమారం రెండు ఉమ్మడి మండలాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండలకేంద్రంలో శుక్రవారం రోజు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నోముల నరసింహ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మార్గం మహేష్,ప్రధాన కార్యదర్శి పుప్పాల రామ్ రెడ్డి,కార్యదర్శి నీలగిరి ప్రవీణ్, కోశాధికారి ఎదులాపురం దయాకర్,కార్య వర్గ సభ్యులు మామిడి ఆంజనేయులు,కుందారపు ప్రభాకర్,ఎండీ రఫీ,ఎండీ రహీం,గోడికె సాయి కృష్ణ,బొంగొని మల్లేశం గౌడ్,చిరుమళ్ళ వజ్ర లింగం,మారంపెల్లి సురేష్,బక్కురి నరేష్,పల్లి కొండ గణేష్,పల్లురి దేవయ్య లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**సూర్య, వీణవంక**



సర్పంచ్ పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా పాలకవర్గానికి, సిబ్బందికి శుక్రవారం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య-తిరుపతిరెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధి పదానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి, ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చింతల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్య క్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, పాలకవర్గం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని కలిసి రాజన్న లడ్డు ప్రసాదం అందజేత

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ నాయక్ ను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు దయ్యాల రాజశేఖర్, దయ్యాల ప్రశాంత్, రాజు మర్యాద పూర్వక ంగా కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసినారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి ఎస్సై శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రంగుల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కల్పన ,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజని, పోలీసు స్టేషన్ లో సీఐ రమేష్, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సంపత్, మున్సిపల్ కార్యాలయలో కమిషనర్ శ్రీనివాస్, జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ రమేష్, వ్యవసాయ కార్యాయలం లో సెక్రెటరీ నాయక్, పశువైద్య కేంద్రంలో పశు వైద్యులు, ప్లవన్ మజుందార్ గాంధీ చౌరస్తా లో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, మువన్నెల జండా ఎగరవేశారు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు,యూనియన్ల,ఆధ్వర్యంలో వాడవాడలా జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## దేశ భక్తిని చాటుకున్న మహిళామణులు

### - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య వేములవాడ టౌన్**



ఏ దేశమేగినా ఎందుకలిడినా...ఏ పీఠక్కినా... ఎవ్వరేమనినా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని..నిలపరా నీ జాతి నిండు గౌరవము...జాతులు వేరైనా భాషలు వేరైనా మేమంతా ఒక్కటే... కులాలు వేరైనా మతాలు వేరైనా మేమంతా ఒక్కటే...భారత జాతి ముద్దు బిడ్డలం...భావి భారత వీర మహిళలం అంటూ వేములవాడ పట్టణానికి చెందిన మహిళామణులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఔరా అనిపించారు. భారత దేశ 75వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మహిళామణులు దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ముదిరాజ్ వీధికి చెందిన రాజన్న మహిళ గ్రూప్ సభ్యులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పిల్లి నర్సయ్య అధ్వర్యంలో ముమ్వన్నెల జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం రాజన్న మహిళ గ్రూప్ సభ్యురాలు దైత లత-సతీష్ మాట్లాడుతూ సంస్కృతి,సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే తమ భారత దేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారురానున్న రోజుల్లో తమ మహిళ గ్రూప్ అధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తామని తెలియజేశారు. వేడుకల సందర్భంగా చిన్నారుల వేషధారణ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాజన్న మహిళ గ్రూప్ సభ్యులు ఎంబెరి మమత,అరుణ,సులోచన,భారత,మంజుల,సంధ్య,నమిక,రేణుక, ఎల్లవ్వ,రేఖ లతో పాటు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కవితక్క.. కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేయడం మానుకో

**సూర్య, మెట్ పల్లి**



కవితక్క గారు కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేసే స్థాయి మీది కాదు గుర్తు పెట్టుకోండి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెజ్జరపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా రోజులు వస్తాయి గుర్తుపెట్టుకోండి అంటూ కాంగ్రెస్ ను విమర్శించే ముందు గత పది సంవత్సరాలలో మీకు తెలంగాణ ప్రజలు ఇచ్చిన టైంలో మీరు తెలంగాణ ను దోచుకుంటేనే ప్రజలు కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారు. అది మర్చిపోయి మాట్లాడుతున్నారు. అలాగే హైదరాబాద్ లో ఒక ఆడకూతురును మహిళా పోలీసులు జడపట్టుకొని ఈడ్చుకెళ్లారు అని గగ్గోలు పెడుతున్నారు దీన్ని మేము కండిస్తున్నాం, కానీ మీ హయాంలో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో అధికారులు చేసిన పొరపాటుకు పదుల సంఖ్యలో ఆడకూతుళ్ల ఆత్మహత్యలు చేసుకుంటే ఎం చేశావు. మీ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి పబ్బం గడుపుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదు, కానీ మీరు చేసిన అవినీతి బయటకు వచ్చి ఎక్కడ జైలు కు వెళ్లాల్సి వస్తుందో అని కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే నమ్మేంత అమాయకులు కాదు తెలంగాణ ప్రజలు అని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజానీకం మీకు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను ఆయిన సరిగ్గా నిర్వహించండి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ హాఫిజ్, రాజు,మారుతి,సురేష్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక:**



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వీణవంక మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకు న్నారు. వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వంశీకృష్ణ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తిరుమల రావు, వీణవంక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, సహకార సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డిలు జెండాలు ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, అర్ఐ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ విశ్వనాథ్, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతా శ్రీనివాస్, ఎంపీటీసీలు నల్ల మమత, రజిత, సవిత, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, మల్లయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని రాఘవపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సగర ఆదేశాల మేరకు రాష్ట్ర కోశాధికారి కుమార్ స్వామి ఆధ్వర్యంలో క్యాలండర్ ఆవిష్కరణ చేశారు. ఇందులో రాష్ట్ర కోశాధికారి కుమారస్వామి సాగర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకుల మొండయ్య , జిల్లా అధ్యక్షులు మరుకు లక్ష్మణ్ , కనుకుల కొమురయ్య , తాటిచెట్టు సదయ్య , తాడిశెట్టి కనకయ్య ,కడిపత్రి శ్రీనివాస్ , మరుకు వైకుంఠం సత్తయ్య సతీష్ సదయ్య మరియు సగర సంగం నాయకులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్లుగా పిఏసిఎస్ లు...

## - విస్తరిస్తున్న సేవలతో పీఏసీఎస్ లు 13కోట్ల మంది రైతు సభ్యులకు లబ్ధి

**సూర్య చిగురు మామిడి....**

దేశ వ్యాప్తంగా ఉన్న 30వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను (పిఎసిఎస్) కామన్ సర్వీస్ సెంటర్లుగా (సీఎస్సీ) మార్చేందుకు నేషనల్ కౌన్సిల్ ఫర్ కో-ఆపరేటివ్ ట్రైనింగ్ (ఎన్సీసీట్) శిక్షణ ఇవ్వనుందని ఎన్ సిసిటి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్లతో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే పౌరులకు నేరుగా ఈ సేవలు, కామన్ సర్వీస్ సెంటర్లుగా (సీఎస్ సీ)గా నమోదు చేసుకున్న 30వేల మంది పీఏస్ఎస్ ఏ ఉద్యోగులకు ఫిబ్రవరి,మార్చి నెలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం తర్వాత ఈ పీఏసీఎస్ లు బ్యాంకింగ్,ఇన్సూరెన్స్, ఆధార్ అప్ డేట్స్, అన్ని గవర్నమెంట్ సిటిజన్ ఈ-సర్వీసెస్ వంటి అనేక అత్యవసర సేవలకు వన్ స్టాప్ షాప్ గా మారనున్నాయి.నేషనల్ కౌన్సిల్ ఫర్ కో-ఆపరేటివ్ ట్రైనింగ్ (ఎన్సిసిటి) అనేది సహకార మంత్రిత్వ శాఖచే ప్రోత్సహించబడిన స్వయంప్రతిపత్తి కలిగిన సొసైటీ. స్వల్పకాలిక సహకార పరపతి వ్యవస్థను (పీఏసీఎస్) ను బలోపేతం



చేయడానికి కేంద్ర మంత్రి, కేంద్ర సహకార మంత్రి నాయకత్వంలో సహకార మంత్రిత్వ శాఖ అనేక చర్యలు చేపట్టింది. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) సాధనాలతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. సేవల పంపిణీలో పారదర్శకతను పెంచడంలో, నిత్యావసర సేవలను వారి ఇంటి ముంగిటకు తీసుకురావడం ద్వారా పౌరుల భారాన్ని తగ్గించడంలో సీఎస్సీ గణనీయమైన పాత్ర పోషిస్తుంది. 30వేల పీఏసీఎస్ లకు సిఎస్ సి వివిధ సేవలను అందించేందుకు వీలుగా సమగ్ర శిక్షణ కార్యక్రమం 2024ఫిబ్రవరి నెల నుంచి ప్రారంభం కానుందని ఎన్ సీసీటీ అధికారి తెలిపారు.ఎన్సీసీటీ (%చీజజు%) సంబంధం ఉన్న సుమారు 80మంది మాస్టర్ ట్రైనర్లు భారతదేశంలోని 570జిల్లాల్లోని సుమారు 30వేల పీఏసీఎస్లకు, పీఏసీఎస్(%ూూజం%) ల ఆదాయాన్ని పెంచేందుకు వీలుగా ఫిబ్రవరి,మార్చి నెలల్లో శిక్షణ ఇవ్వనున్నారు. వ్యవసాయ పరికరాలు,పాన్ కార్డులు, రైళ్లు, బస్సులు, విమానాలకు సంబంధించిన ట్రావెల్ బుకింగ్స్ వంటి వ్యవసాయోత్పత్తులకు ఇవి వన్ స్టోన్ షాపులుగా మారనున్నాయి. సహకర్ సే సమృద్ధి' అనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను నెరవేర్చేందుకు ప్రభుత్వం పీఏసీఎస్ లను సీఎస్ సీలుగా పనిచేసేందుకు అనుమతించింది. ఇందుకోసం కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీలు) ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నాబార్డ్, సీఎస్సీ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, సహకార మంత్రిత్వ శాఖ, మధ్య, నమోదైన 30వేల పీఏసీఎస్ఏ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమ అవగాహన ఒప్పందం కుదిరిందని డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకులలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా. వేణు గోపాల రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘన్ముకుల సర్పంచ్ సునీతా మల్లారెడ్డి, మాజీ ఎస్.ఎమ్.సి చైర్మన్ రాజు, సభ్యులు సదయ్య, పద్మ, గ్రామ పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. కాగా గత నెలలో పదవి విరమణ చేసిన స్కూల్ నైట్ వాచ్ మెన్ మల్లరావును సన్మానించారు.

**కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో....**

వీణవంక మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో గణతంత్ర వేడుకల్లో భాగంగా ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ జాతీయ గీతాన్ని ఎగరవేసి స్వీట్లు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. అనంతరం పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించగా, చౌరస్తాలో పిల్లలు వివిధ వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి ప్రజలను, తల్లిదండ్రులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమారస్వామి, ఉప సర్పంచ్ భానుచందర్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## పదవుల కన్నా ప్రజాసేవే ముఖ్యం

**- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు**

**సూర్య జమ్మికుంట**

మాకు పదవులు ముఖ్యం కాదు ప్రజా సేవ ముఖ్యం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు అన్నారు.పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ మాట్లాడారు. మాకు పదవులు ముఖ్యం కాదు ప్రజా సేవ, పట్టణ అభివృధి ముఖ్యం అని చెప్పారు. బీ ఆర్ ఎస్ పార్టీ బీ ఫామ్ తో గెలిచిన 23 వ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రేసు పార్టీ లో చేరారని తెలిపారు.కాంగ్రేసు పార్టీ అధికారంలోకి రాగానే చైర్మన్ కుర్చీకి ఆశపడిన మల్లయ్య 23 మంది కౌన్సిలర్లకు మాయ మాటలు చెప్పి తన వైపు తిపుక్కునెలా చేసి అవిశ్వాస తీర్మానం పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందించారు. క్యాంపు వెళ్లారు. నిజం తెలుసుకొన్న కౌన్సిలర్లు స్వచ్ఛందంగా తిరిగి వచ్చారని చెప్పారు. అవిశ్వాస తీర్మానం నెగ్గదనే భయంతో తనపై భౌతిక దాడులు చేయించారని అన్నారు. 14 మంది కౌన్సిలర్ల తోపాటు నాయకులు,ప్రజలు నాకు అండగా నిలిచారని చెప్పారు. అయినా నేను బయపడలే కాని తన కూతురు పెళ్ళి రోజు అవిశ్వాసం పెట్టి మానసిక క్షోభకు గురి చేశారని తీవ్ర భాగొద్వేగానికి గురై చైర్మన్ కంటతడి పెట్టుకున్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడనని తన వెంట ఉన్న 14 మంది కౌన్సిలర్లను ఎన్నడు మరవను అని చెప్పారు.క్యాంపులో ఉన్న కూడా ఆరు గ్యారెంటీల దరఖాస్తుల ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూసామని తెలిపారు. చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపామని చెప్పారు. ఇక ముందు కూడా పట్టణ అబివృద్ధికి ప్రజా సేవ కు పాటు పడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్న కోటి పట్టణ అధ్యక్షుడు రాజ్ కుమార్,సొసైటీ చైర్మన్ సంపత్, కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**సూర్య మల్యాల**



75వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మునిందర్ వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే పోతారం నూకపల్లి మల్యాల సింగల్ విండో కార్యాలయంలో సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు రామలింగారెడ్డి మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి ముత్యంపేటలో సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మిట్టపల్లి విమలజెడ్పిటిసి రామ్మోహన్ రావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కనకం వంశీ తండ్రి గురువారం మరణించగా ఇప్పటికే తల్లిని కోల్పోయి అనాధగా మారాడు. అమ్మమ్మ ఉన్నప్పటికీ వృద్ధాప్యం అనారోగ్యం తో మంచాన పడి ఉంది. దింతో వంశీ అనాధ గా మారాడు.ఈ నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, చుప్ప శ్రీనివాస్, బండారి ఆంజనేయులు, కొత్తూరు వంశీకృష్ణ, బండారి రాజేష్, కదారి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా పెరమండ్ల సంపత్

**సూర్య, వీణవంక**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వీణవంక మండల అధ్యక్షులుగా పెరమండ్ల సంపత్ ఎన్నికయ్యారు. వీణవంక మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఊకంటి మల్లాచారి హాజరయ్యారు. ఈ సమావేశంలో వీణవంక మండలానికి చెందిన పెరమండ్ల సంపత్ ని వీణవంక మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నా నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ సీమ శ్రీనివాస్ కి, ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి సంపత్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రాజిరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.



## నాన్నకు ప్రణతి పుస్తకావిష్కరణ

**సూర్య ధర్మపురి:**

నాన్నకు ప్రణతి అనే పుస్తకాన్ని ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధులు కీర్తి శేషులు కెవి కేశవులు శత జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థాని క కర్నె అక్క పెల్లి కళ్యాణ మండపంలో వారి కూతురు డాక్టర్ కెవి ప్రణతి రచించిన నాన్న కు ప్రణతి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నె అక్కపెల్లి నర్సింహులు చారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్, సెక్రటరీ లు కర్నే మురళీధర్, కర్నె రోహిత్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాం త్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తమ్మ, రిటైర్డ్ జడ్జి రాజన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్, గుండి మహాదేవ్ శర్మ, దత్తాత్రేయ, జిల్లా మేరు సేవ సంఘం అధ్యక్షులు గట్ల రమేష్, సుధాకర్, మేరు జిల్లా కార్యవర్గ సభ్యులు, మేరు కులస్తులు, మిత్రులు పాల్గొన్నారు.

## యువత సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**



దేశ జనాభాలో యువతే అధికం.. వారు సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి ఉజ్వలమవుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి ప్రసంగించారు. పాఠశాలలో విద్యార్థులు చేసే ప్రతిజ్ఞ.. నేర్చుకున్న విలువలు బడి వరకే పరిమితమవుతున్నాయని వాటిని పాటించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారువిద్యార్థులను ఉత్తమ పౌరులుగా దేశభక్తులుగా తయారు చేయాలని సూచించారు గణతంత్ర దినోత్సవం రోజు మాత్రమే రాజ్యాంగ స్ఫూర్తిని పట్టించుకొని మిగతా రోజుల్లో వదిలేస్తే ప్రయోజనమేముందని... నిత్య స్ఫూర్తి కలిగేలా వ్యక్తి నిర్మాణం జరగాలన్నారు యువత విలువలతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందనిసమాజం మారాలంటే మార్పు మన నుంచి మొదలవ్వాలి అప్పుడే రాజ్యాంగ స్ఫూర్తికి అర్థం, పరమార్థం ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం.

**- కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎందరో మహానుభావులు, త్యాగధనుల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవమని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు ఎరబాటి రాజేశ్వర్ రావును తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తహసిల్దార్ జాహెద్ పాషా మాట్లాడుతూ దేశంలో ప్రజలందరూ జరుపుకునే అన్ని పండుగల కంటే గొప్పదైన పండుగ స్వాతంత్ర్య దినోత్సవమన్నారు, భారత దేశంలో ప్రతి ఒక్కరి గుండెల నిండుగా, నర నరాలలో భారత దేశం పై ప్రేమ ఉంటుందని మహానుభావుల త్యాగ ఫలితాన్ని స్మరించుకోవడమే స్వాతంత్ర దినోత్సవమన్నారు. స్వాతంత్ర్య సమరయోధులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ ధీరజ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఏ ఎస్ ఐ నీలిమ, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, డిక్షనరీల పంపిణి..

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని తాటి పెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా చొప్పదండి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యా ర్థులకు ప్యాడ్లు, పెన్నులు,డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి అనేది ముఖ్యఘట్టమని విద్యార్థుల భవిష్యత్తుకు ఇదే పునాది అని, నేటి విద్యార్థులు రేపటి సమాజాన్ని నిర్మిస్తారు కనుక పదవ తరగతిలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశ అభివృద్ధిలో సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు ఎడెల్లి రాజేష్,కొత్తకొండ సాయికృష్ణ,మ్యాకల అశోక్,నజీర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**సూర్య,కోరుట్ల టౌన్**

పట్టణంలోని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్, ఎంపిడిఒ, ఆర్డిఒ, ఎమ్మెల్యే క్యాంపు, కాంగ్రెస్, పలు ప్రభుత్వ, ప్రయి వేట్ విద్యాసంస్థల్లో పలు కుల,యూత్ సంఘాల్లో గణతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక పోరాటాల, త్యాగాల, బలిదానాల వలన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందనీ బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి స్వాతంత్రం సాధించడానికి మహాత్మా గాంధీ,సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్,నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా ఎంతోమంది సమారయోధుల పోరాటం వల్ల స్వాతంత్రం సాధించుకున్నామని అన్నారు.కాంగ్రెస్ కార్యాలయం లో జువ్వాడి నర్సింగరావు,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్,పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఆర్డిఒ రాజేశ్వర్, ఎంఆర్ఒ కిషన్, పోలీస్ స్టేషన్లో సిఐ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టీ.రాజేశ్వర్ జాతీయ జెండా పతాకావిష్కరణ గావించారు.అనంతరం ఉత్తమ ప్రతిభను కనబరిచిన పారిశుద్ధ్య కార్మికులు,ఆఫీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్,చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ ,మున్సిపల్ కమిషనర్ టీ.రాజేశ్వర్, వార్డ్ కౌన్సిలర్స్ మరియు కో ఆప్షన్-మెంబెర్స్,పట్టణ పుర ప్రముఖులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.









## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య వీర్లపల్లి**

ఎంపియుపిఎస్ రంగంపేట్ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల జాతీయ నాయకుల వేషధారణలో వారి గొప్పతనాన్ని గురించి ఉపన్యసించడం జరిగింది. వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయక దుస్తుల్లో ఉన్నటువంటి జంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ 5000 రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించినటువంటి ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సర్పంచ్, ఊరి పెద్దల సమక్షంలో వారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగం, మాజీ సర్పంచ్ మల్లయ్య , వార్డ్ మెంబర్స్ లకావత్ రాజేందర్, లక్ష్మీనారాయణ, హెచ్ఎం కె ప్రవీణ్, ఉపాధ్యాయినిలు మానస వీణ, దివ్య, రాణి, పేరెంట్స్ మొదలగున వారు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శికి ప్రశంస పత్రం అందజేసిన కలెక్టర్

**సూర్య - కథలాపూర్**

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా చెదలు నారాయణ శుక్రవారం జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాష చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. మండల కేంద్రం కథలాపూర్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న నారాయణ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతులా మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ప్రశంస పత్రం అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ అవార్డు రావడంతో నాపై మరింత భాధ్యత పెంచిందని అన్నారు. ఈ అవార్డు రావడానికి కృషి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## జై పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా తిరుపతి

**సూర్య, మెట్ పల్లి**



పట్టణంలోని 11వ వార్డు జై పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షులుగా జడల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కార్యవర్గం ఎన్నిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జడల తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా రాంపల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిలివేరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పసునూరి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. వీరిని సంఘ సభ్యులు అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.సంఘానికి అన్నివేళ అన్ని విధాల సహకరిస్తామని నూతనంగాఎన్నికైన కార్యవర్గం తెలిపారు.

## సామాజిక సేవకు మంచి గుర్తింపు

**సూర్య -కోరుట్ల**



సామాజిక సేవ చేయడం వల్ల మంచి గుర్తింపు లభిస్తుందని కోరుట్ల ఆర్డిఓ రాజేశ్వర్ అన్నారు. గురువారం రాత్రి స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని సి. ప్రభాకర్ గ్రంథాల యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవ చేయడం వల్ల సేవ చేసిన వారికి మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఓకే నవ మార్షల్ కరాటే మాస్టర్లు అబ్దుల్ మజీద్, అల్లే రమేష్ లు కరాటే రంగంలో ఎంతో మంది విద్యార్థుల కు కరాటే లో శిక్షణనిస్తూరాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో మోడల్స్ సాధించే విధంగా చేశారు. ఆర్డిఓ వారికి మేమేంటో లు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు వ్యక్తులు మాట్లాడుతూ కరాటే ఆత్మస్థైర్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిషన్ ,స్వేచ్ఛ సాహితీ సామాజిక సేవా సంస్థ వ్యవస్థా పకులు రాస భూమయ్య , చేన్న విశ్వనాథం ,ఉయ్యాల నరసయ్య ,రుద్ర నాగరాజు, శేఖర్ ,శ్రీనివాస్, మనోహర చారి, రాచకొండ దేవయ్య ,కృష్ణ ప్రసాద్ ,నగేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద సైకిల్ పై రోడ్డు దాటుతున్న మున్సిపల్ పరిధిలోని దమ్మక్కపేటకు చెందిన ఇల్లందుల పోచయ్య (70) ని వేములవాడ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఢీకొట్టడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. వేములవాడ డిపోకు చెందిన (ఏపీ 29 జెడ్ 31 57) నెంబర్ గల ఆర్టీసీ బస్సు వరంగల్ నుండి కరీంనగర్ వైపు వెళుతూ సైకిల్ పై రోడ్డు దాటుతున్న ఇల్లందుల పోచయ్య ను ఢీకొట్టడంతో అతడు ఎగిరి పడ్డాడు. దీంతో చెవి, ముక్కులో నుంచి రక్తం కారగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని 108 ద్వారా స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. బ్లూ కోల్డ్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసుకుని, ఆర్టీసీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు.

## ఎండపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఎండపల్లి**

భావితరాలకు స్ఫూర్తిగా బాబా సాహెబ్ అంబేద్కర్ నిలిచారని ఎండపల్లి మండల ప్రెస్ క్లబ్ అద్యక్షుడు కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజారాం పల్లి లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా భారత్ అవిర్భవించడం,రాజ్యాంగ ఫలాలు,అన్ని వర్గాల అభ్యున్నతి, స్వేచ్ఛ, సమానత్వం హక్కులు రాజ్యాంగం ద్వారానే సాకారం అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరి ప్రభాకర్, బాలసాని శ్రావణ్ కుమార్, ప్రచార కార్యదర్శి చిలుక సతీష్, సభ్యులు గంగయ్య, యంసాని రమేష్,ఉప్పు రమేష్, బెత్తపు లక్ష్మి రాజం లు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**ˇూర్య ధర్మపురి:**



మండలంలో గణతంత్ర వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు ఘనంగా జరుపుకున్నారు. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో , మార్కెట్ యార్డులో, పోలీసు స్టేషన్లో, అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, పాలకవర్గ వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ, సిబ్బంది మేనేజర్ బాలే గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సిఎచ్ గంగాధర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 , ఏ.పీ.ఏ ఏరియాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అర్జీ-3 అండ్ ఏపీ డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనేక మంది వీరుల త్యాగ ఫలితంగా భారతదేశానికి 1947 వ సంవత్సరంలో స్వాతంత్రం వచ్చినప్పటికి, మన దేశానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 రోజున అమల్లోకి తీసుకురావడం జరిగిందని ఆర్జీ -3 జీఎం నరేంద్ర సుధాకర రావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లు అన్నారు. శుక్రవారము 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అర్జీ-3 %డ% ఏపీఏ ఏరియాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జి.ఎం కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఏ.పీ. ఏ, జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని అర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. తర్వాత సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు కవాతును నిర్వహించడం జరిగింది. ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగింది. విజిలెన్స్ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుతులను అందజేయడం జరిగింది. ఈ సంద్భంగా జీఎం లు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో గల ఏకైక బొగ్గు సంస్థ గానే కాక తెలంగాణలో గల పెద్ద పరిశ్రమగా, తెలంగాణకు మనీ హారంగా విరాజిల్లుతుంది మన సింగరేణి అని, రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా తగినంత బొగ్గును మన సింగరేణి సంస్థ అందిస్తుందని, మన సంస్థ బొగ్గు ద్వారానే కాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కూడా చేయుచుందని, మనం అందరం కలిసికట్టుగా పనిచేసి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించుకుంటూ ముందుకు సాగాలని, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఉత్తమ అధికారులుగా, ఉత్తమ ఉద్యోగులు గా ఎంపికైన వారకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ . ఐ.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్.సి. రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్.రాధ కృష్ణ, సేవా అధ్యక్షురాలు ఎన్. అలివేణి సుధాకర రావు, ఏ.పీ. ఏ జీ.ఎం సతీమణి కే.వియజలక్ష్మి వెంకటేశ్వర్లు , పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతోపాటు వివిధ గనుల,విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సేవా సభ్యులు, ఉత్తమ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మార్గదర్శనంలో రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తాం

## - రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ అనురాగ్ జయంతి



**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శనంలో కార్మిక ధార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు కృషి చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సారథ్య ంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగిం చిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొంది ంచిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర ్భంగా కలెక్టర్ జోహార్లు అర్పిస్తున్నాన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుందని, ప్రజా ప్రభుత్వం కొలువైన నెల రోజుల లోపునే 'అభయహస్తం' ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 09-12-2023న ప్రారంభించగా నేటివరకు జిల్లాలో వేములవాడ, సిరిసిల్ల డిపోల పరిధిలో 20 లక్షల 5 వేల జీరో టికెట్లపై మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని ఆయన వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సహాయాన్ని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. అభయహస్తం గ్యారెంటీలైన మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు ప్రతీ నెల 2 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు, కౌలు రైతులకు ఏటా ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి సాయం, వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే కూలీలకు ఏటా 12 వేల రూపాయలు, గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను ఖర్చు చేసే పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం పంపిణీ, చేయూత పథకం కింద వయో వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, డయాలసిస్, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, బీడీ టేకేదారులలో అర్హులైన వారికి 4 వేల రూపాయల చొప్పున ఫించన్లు మరియు 6 వేల రూపాయల చొప్పున దివ్యాంగులకు ఫించన్లు, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డును అందించేందుకు 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని తేదీ 28-12-2023 నుండి 06-01-2024 వరకు నిర్వహించి, దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజల నుంచి వచ్చిన 1 లక్షా 92 వేల 544 అర్జీలను కంప్యూటరీకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వెల్లడించారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా శాసనసభ ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జిల్లాలో నిర్వహించుకున్నా మన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మెరుగైన సేవలతో సంస్థాగత ప్రసవాలు పెరిగాయని తెలిపారు. జిల్లాలోని 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం అందించే ఎన్క్వాస్ సర్టిఫికేట్ లభించిందని, తద్వారా మౌలిక సదుపాయాలు మరింత పెంపొందించి పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే సౌలభ్యం కలగనుందన్నారు. పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామాలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపుకు ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తుందన్నారు. కార్మికక్షేత్రమైన జిల్లా కేంద్రం సిరిసిల్లతోపాటు దక్షిణ కాశీగా పేరు గాంచిన ధార్మికక్షేత్రం వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందన్న కలెక్టర్ , ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆధ్యాత్మిక పట్టణం వేములవాడను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిరిసిల్ల పట్టణం ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ పట్టణంగా జాతీయ స్థాయిలో ధృవీకరించబ డిందని, మార్చి మాసంలో వేములవాడలో నిర్వహించే మహాశివరాత్రి వేడుకలను భక్తులు మెచ్చేలా నేత్రపర్వంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నామన్నారు. శాంతి సామరస్యం వెల్లివిరిసిన సమాజంలో మాత్రమే వికాసం సాధ్యమవుతుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుం దని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీలేకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గార్ల మార్గదర్శనంలో అన్ని రంగాల్లో ధార్మిక, కార్మిక, కర్షక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పి.గౌతమి, ట్రెయినీ ఐపిఎస్ రాహుల్ రెడ్డి , ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధుసూధన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపరేపలాడినా మువ్వన్నెల జెండా











**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత రాజ్యాంగాన్ని రచించుకొని ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించామని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, సింగరేణి కార్మికుల ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణం లో విజయవంతంగా నిర్వహించుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, సమీకృత జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, కార్పొరేషన్ వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, సదరు దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 7.8 లక్షల మంది మహిళలు జీరో టికెట్ తో ప్రయాణం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచిందని, పరిమితి పెంచిన తర్వాత ఇప్పటి వరకు మన జిల్లాలో ఆరోగ్యశ్రీ ద్వారా దాదాపు 1399 మంది ఉపయోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, గృహ జ్యోతి పథకాల అమలుకు దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా జిల్లాలో నిర్వహించి 2.4 లక్షల దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తులన్నిటిని ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతులను ప్రోత్సహిస్తూ లాభదాయక సాగు పెంపొందించాలని రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా నియంత్రణ చర్యలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పదిలో 100% ఉత్తీర్ణత దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని చారిత్రక ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, పెద్దపల్లిలోని రామగిరి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి ఘనంగా సన్మానించారు.

**విధులలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలులి**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులతోపాటు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, పోషణ అభియాన్ పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉదయం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. మహాత్మ జ్యోతిబాపూలే బాలికల, పెద్దపల్లి పాఠశాల విద్యార్థినులు పదరా పదరా అనే గేయంపై , కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ముత్తారం బాలికలు ఇండియా వాలే గేయంపై, రైజింగ్ సన్ పాఠశాల బాలికలు ఏ వతన్ గేయంపై , కేరళ మోడల్ స్కూల్ దేశ్ రంగీలా గేయంపై, గాయత్రి హై స్కూల్ పెద్దపల్లి విద్యార్థినులు ఆయరే సుభ్ దిన్ గేయంపై చేసిన ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జె.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, ఏసిపిలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# ప్రతిభ ఆమె సొంతం

- రంగస్థలయి బుల్లితెరు
సినిమాలలో వైవిధ్య పాత్రలు
- అవార్డులు బిరుదులు



**సూర్య హుజురాబాద్,**

కొందరు కొన్ని పనులే చేయగలుగుతారు.... కానీ మరి కొంతమంది విభిన్న రంగాల్లో తమ ప్రతిభను చూపుతూ తమకు తమ ప్రాంతానికి గుర్తింపు తెచ్చే వ్యక్తులు అరుదుగా ఉంటారు..... స్వయం ప్రతిభ తో యాంకర్ గా డబ్బింగ్ ఆర్టిస్ట్ గా ఈవెంట్ ఆర్గనైజర్ గా ఎదిగి రంగస్థలం, బుల్లితెర లో జబర్దస్త్, టాక్ షో, సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు వేస్తూ అనేక అవార్డులు, బిరుదులు పొందిన హుజురాబాద్ కు చెందిన మిడిదొడ్డి శ్రీదేవి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుపొందింది, వీణవంక మండలం బేతి గల్ గ్రామంలో గోపాల్ రావు లక్ష్మీ దంపతులకు జన్మించిన ఆమె కాలేజీ చదువుల వరకు హుజురాబాద్లో ఉండి చదువుకుంది, డిగ్రీ చదివే సమయంలో ఉపాధ్యాయురాలిగా వైస్ ప్రిన్సిపల్ గా ప్రవేట్ పాఠశాలలో పనిచేసింది ఇదే సమయంలో ఉత్తమ టీచర్ గా అవార్డు పొందింది. పిల్లలకు చదువు చెప్తూనే అనేక హాస్య రస కార్యక్రమాల్లో పాల్గొనేది 2007లో జీ తెలుగు టీవీ వారు నిర్వహించిన జి కామెడీ షో లో పాల్గొని రెండో రౌండ్లో ఎలిమినేట్ కావడంతో పట్టుదలతో 2008లో జెమినీ టీవీలో నిర్వహించే కామెడీ షోలో పాల్గొని ప్రథమ బహుమతి పొందింది. అప్పటినుండి ఈటీవీ జెమినీ జీ తెలుగు ఛానల్ లో ప్రసారమయ్యే అనేక షోలలో ఆమె పాల్గొని ప్రతిభను చూపింది. ఇదే సమయంలో ఈటీవీలో ప్రసారమయ్యే జబర్దస్త్ కార్యక్రమంలో రాకెట్ రాఘవ రాకింగ్ రాకేష్ కెవ్వు కార్తీక్ టీమ్లలో పాల్గొని బహుమతులు పొందింది, ప్రశంసలు పొందింది. తర్వాత ఈటీవీలో ప్రసారమైన ఆహ్వానం మనసు మమత సీరియల్ ల లో డాక్టర్ గా ,ఆంటీ గా, జెమినీలో ప్రసారమైన రణరంగంలో దొరసానిగా, లోగిలి లో విలన్ గా పాత్రలు వేసి మెప్పించింది బుల్లితెర నుండి సినిమా రంగంలో ఆ నలుగురు సినిమాలో ఆమని సహాయకురాలిగా ఠాగూర్ లో చిరంజీవి సిస్టర్ గా హాట్స్టార్ ఓటీ టి లో వచ్చే" ఓకే బావ" సినిమాలో తల్లిగా భ్రమర సినిమాలో వదినగా తన నటనను ప్రదర్శించింది . హైదరాబాదు రవీంద్రభారతిలో ఢిల్లీ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన పోటీలలో బెస్ట్ యాంకర్ గా అవార్డు పొందింది పలు సీరియల్ లో నటించిన నటన గాను జూనియర్ తెలంగాణ శకుంతల గా బిరుదు పొందింది. కామెడీ టాక్స్ షోలలో మంచి ప్రతిభ చూపినందుకు " నవ్వుల సిరిమల్లి " అనే బిరుదు తెలంగాణ మూవీ ఆర్టిస్టుల అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా శ్రీదేవి పనిచేసింది . డబ్బింగ్ ఆర్టిస్టుగా అనేక సీరియల్ లకు సినిమాలకు డబ్బింగ్ చెప్పింది. ఎస్పీ బాలసుబ్రమణ్యం , సుశీల, యాంకర్ సుమ వివిధ సినీ ప్రముఖుల ప్రశంసలు పొందింది

**అన్ని రకాల పాత్రలు వేస్తా**

**- మిడిదొడ్డి శ్రీదేవి**



ఎలాంటి గాడ్ ఫాదర్ లు లేకున్నా సినిమా టీవీ రంగాలలో వివిధ రకాల పాత్రలు వేసి అవార్డులు పొందాలని అన్ని రకాల పాత్రలు వేసి ప్రేక్షకులను ఇప్పిస్తానని మిడిదొడ్డి శ్రీదేవి తెలిపింది.

## పేద ప్రజలకు బట్టల పంపిణీ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



గణతత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టనలోనీ రోడ్ సైడ్ నివసిస్తున్న పేద ప్రజలకు మరి యు భిక్షాటన చేస్తున్న వారికి కొత్త బట్టల ను ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్ పల్లి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్, గణేష్,రవితేజ, మణిదీప్,శివ,రాహుల్ పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు జాతీయ నాయకులను, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారినీ గుర్తు చేసుకుంటూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింద చంద్రమౌళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు మనమంతా స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్పూర్తితో భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ప్రభుత్వం జర్నలిస్టులకు అందాల్సిన ఫలాలను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సూర్య కోనరావుపే**

కోనరావుపేట మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహాశీల్దార్ కార్యాలయం నందు తహాశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు మువ్వన్నెల జెండా ఎగురవేయగా, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో ఓదెల రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.అలాగే సెస్ కార్యాలయం నందు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,కోనరావుపేట, కొలనూర్ ప్యాక్స్ కార్యాలయాల నందు చైర్మన్లు బండ నర్సయ్య యాదవ్,సంకినేని రామ్మోహన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా జాతీయ జెండాను ఎగువేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల భవనాల్లో నాయకులు రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 8:45 గంటలైన హాస్పిటల్ ముందు జాతీయ జెండాను ఏర్పాటు చేయకపోవడంపై పలువురు విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో , మార్గదర్శి విద్యా వికాసిని స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఉత్తమ సేవాపతకాలు అందుకున్న పట్టణ పోలీసులు

**సూర్య వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన పోలీసు సిబ్బందిని గుర్తించి, వారిని ప్రోత్సహించే దిశలో భాగంగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ నేపథ్యంలో జిల్లాలోని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మీర్జా యాహియా బేగ్ (ఏఎస్సై-654),కానిస్టేబుళ్లు గోపాల్(పీసీ-931),సునీత(డబ్ల్యు పీసీ-20) లు శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఉత్తమ సేవాపతకాలను (ప్రశంసాపత్రాలు) అందుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,పోలీసు సిబ్బంది,పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు,యువత హర్షం వ్యక్తం చేసి,ఏఎస్సై మీర్జా యాహియా బేగ్, కానిస్టేబుళ్లు గోపాల్, సునీత లకు అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

**సూర్య - సుల్తానాబాద్**



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం లోని నారాయణపూర్ గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకొని 2023 ఎస్ఎస్సి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 9.5 జిపిఏ సాధించిన విధ్యార్థినీ రేచవేని సంధ్యకు స్వర్గీయ బ్రహ్మశ్రీ చిలుమోజు చంద్రమౌళి చార్యుల పేరున వారి కుమారులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చార్యులు, చిలుమోజు గోవర్ధన చారి, చిలుమోజు రాజ బ్రహ్మచారి చేతుల మీదుగా 5016 రూపాయల నగదు పారితోషికంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల రమేష్, సర్పంచ్ మూల స్వరూప- రాజేశం, హెచ్ఎం బషీర్, మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అర్. మల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్, దేవేందర్, వెంకటేష్, లక్ష్మణ్, వసంత, సుధారాణి, విజయలక్ష్మి, ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలు సిరిసిల్ల పట్టణంలో వాడవాడలా అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. పట్టణం లో 75వ గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి.75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో అధ్యక్షులు తాటిపాముల దామోదర్, పద్మశాలి సంఘం భవనంలో అధ్యక్షుడు గోలి వెంకటరమణ,పద్మశాలి కళ్యాణ భవనంలో అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్ మూడు రంగుల జెండాను ఎగరవేశారు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్,సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో సిఐ రఘుపతి,సెస్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ చిక్కల రామారావు,ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు ఆకుల జయంత్, టౌన్ క్లబ్ లో అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు.భారత రాష్ట్ర సమితి తెలంగాణ భవనంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్మన్ అరుణ,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అయూబ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాణి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజకుమార్, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఏవో కందుల సుధాకర్, మండల వ్యవసాయ కేంద్రంలో ఏవో రజిత లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, గిరిధవర్ రవి, ఇతర రెవిన్యూ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఘన తంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య - కథలాపూర్**

మండలంలో 75వ ఘన తంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారు కుతుబ్ బుద్దిన్, మండల పరిషద్ కార్యాలయంలో ఎంపిపి జవ్వాజి రేవతి - గణేష్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్, ఐ కె పి కార్యాలయంలో ఎ పి ఎం నరహరి, ఎమ్ ఈ వో కార్యాలయ%శీ% లో ఆనందరావు,మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ నరేష్ గ్రామాల్లో సర్పంచులు, అంబేద్కర్ సంఘాల, యువజన సంఘాల నాయకులు తదితరులు జాతీయ జెండా ను ఆవిష్కరించారు .

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ప్రెస్ క్లబ్ (TUWJ IJU) మెట్ పల్లి అధ్యక్షులు గౌరుమంతుల నరేందర్ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరంకుశం నర్సయ్య, వాసిం, హరి ప్రసాద్, లక్ష్మన్, కార్తీక్, సుధాకర్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గోన్నారు.

## పోతుగల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో విజేత సిరిసిల్ల,రన్నర్ ఆఫ్ అవునూర్

**సూర్య ముస్తాబాద్**



పోతుగల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ లో అవునూర్ జట్టు పై సిరిసిల్ల జట్టు విజయం సాధించింది.విజేతకు బహుమతిగా పదివేల రూపాయలను రన్నర్ ఆఫ్ కు ఐదు వేల రూపాయల ను అందజేశారు.